**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.18-02-2021.**

# వివాహిత బలవర్మణనానికి కారణమైన కేసులో భర్త మరియు అత్త మామలకు జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.115/2016 సెక్షన్ 304 (బి) 306, 498 (ఏ) ఐ.పి.సి. సెక్షన్ 3&4 డి.పి. యాక్ట్ కేసులో** నిందితులైన విజయవాడ పాయకాపురంకు చెందిన 1) శంకాబత్తుల బాలాజీ (మృతురాలి భర్త) (31), 2) శంకాబత్తుల రాజేశ్వరి (మృతురాలి అత్త) (52) మరియు 3) శంకాబత్తుల సన్యాసిరావు (మృతురాలి మామ) (54) లపై నేరం రుజువైనందున ది.18.02.2021వ తేదీన మహిళా సెషన్స్ జడ్జి శ్రీమతి జి.ప్రతిభాదేవి గారు నిందితులకు ఒక్కొక్కరికీ 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.2,000/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి మృతురాలు శంకాబత్తుల అరుణకు మరియు పాయకాపురంకు చెందిన శంకాబత్తుల బాలాజీతో 2015వ సం॥లో వివాహం జరిగింది. కాలక్రమంలో ఈ కేసులో పై ముగ్గురు ముద్దాయిలు కలసి తన పుట్టింటి నుండి అధిక కట్నం తేవాలని తరచూగా శారీరకంగా మరియు మానసికంగా అరుణను వేదించడం ప్రారంభించారు. రోజు రోజుకు భర్త మరియు అత్త మామల వేధింపులు అధికమయ్యేసరికి మానసిక వత్తిడి మరియు క్షోభకు గురైన అరుణ ది.28.03.2016వ తేదీన ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి మృతురాలి తల్లి కురందాసు ఆదిలక్ష్మి ది.28.03.2016వ తేదీన ఇచ్చిన ఫిర్యాదుపై అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితులు శంకాబత్తుల బాలాజీ, శంకా బత్తుల రాజేశ్వరి మరియు శంకాబత్తుల సన్యాసిరావు లను ది.31.03.2016వ తేదీన అప్పటి సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ ఎన్.సత్యానందం గారు అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున ఏ.పి.పి. శ్రీ జి.దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్. పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో 17 మంది సాక్షులను విచారించడం జరిగింది.

-- xx --